# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 9, నవంబరు, 2014

తెలంగాణ రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు వెల్లడించారు. భారత – శ్రీలంక జట్ల మధ్య ఉప్పల్‌లో జరిగిన మూడవ వన్డేకు కేసిఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియోషన్ అధ్యక్షుడు అర్షద్ అయూబ్, కార్యదర్శి జాన్‌మనోజ్, ఉపాధ్యక్షుడు బి.యాదగిరి, కోశాధికారి దేవరాజ్, ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ జి. శ్రీనివాసరావు తదితరులు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ఉప్పల్ స్టేడియంలో శాంతి కపోతాలను, బెలూన్లను ఎగురవేశారు. అనంతరం భారత, శ్రీలంక క్రికెట్ జట్టు సభ్యులను, మేనేజర్లను, అంపైర్లను పరిచయం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం తరపున క్రీడాకారులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కొద్దిసేపు క్రికెట్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్రంలో తీసుకోవలసిన చర్యలపై సమీక్ష జరిపారు. జాతీయ జట్టులో తెలంగాణ బిడ్డలు ఉండేలా తీర్చిదిద్దాలని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్‌కు ఎంతో క్రేజ్ ఉందని, విధ్యార్థులు, యువకుల్లో ఉన్న ఆసక్తి క్రిడా నైపుణ్యంగా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ప్రతి జిల్లా కేంద్రంలోను ఓ క్రికెట్ స్టేడియం ఉండాలని, క్రీడాకారులకు సరైన శిక్షణ, ప్రోత్సాహం అందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహణలో అపార అనుభవం, ఆర్థిక వనరులున్న బిసిసిఐ ఈ విషయంలో చొరవ చూపాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి హెచ్‌సిఎ ముందుకు వచ్చింది. ఇందుకు అవసరమైన స్థల సేకరణ బాధ్యతలు తీసుకుంటామని, అన్ని విధాల సహకరిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని క్రీడలలో రాణిస్తున్న క్రీడాకారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ సిటిని నిర్మించే ప్రతిపాదనలపై కూడా సిఎం చర్చించారు. ఉప్పల్ క్రికెట్ స్టేడియం చాలా బాగుందని ప్రశంసించారు. ముఖ్యమంత్రి వెంట విద్యా శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు బివి.పాపారావు, యంపి జితెందర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎంవిఎస్. ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

---------------------------------------------------

సిపిఆర్‌ఓ టు సిఎం